


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి




ఆదివారం 1 ఫిబ్రవరి 2026 6 పేజీలు


### అందుబాటులోకి మన ఇసుక వాహనం
# ఆన్లైన్ బుకింగ్ యాప్

## - జిల్లాలో ప్రయోగాత్మక అమలుకు శ్రీకారం
## - మ్యానువల్ విధానానికి ఇకపై చెల్లుచీటీ
## - కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి
## - ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక కేటాయింపు



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
ఇసుక అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్ విధానాన్ని నిజామాబాద్ జిల్లాలో అందుబాటులోకి తెచ్చామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మైని ంగ్, గ్రౌండ్ వాటర్ తదితర శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఈ నూతన విధానం అమలుకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ, ఇక నుండి పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే ఇసుక బుకింగ్ చేసు కునేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ప్రయోగత్మకంగా నిజామాబాద్ జిల్లాలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టినందున, పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఇసుక అవసరమైన (మిగతా 2లో)



### బాల్య వివాహాలను అడ్డుకోవడంలో
# ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి

## - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి సామ్ కోషి



**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**
బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి సామ్ కోషి అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి లో మహిళలు, పిల్లల రక్షణబి సామాజిక బాధ్యత అనే అంశంపై గ్రామపంచాయతీ కార్యదర్శులు కమ్యూనిటీ పెద్దలు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు స్వయం సహాయక సంఘాల సభ్యులు కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యా యమూర్తి న్యాయమూర్తి తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వా హాక్క చైర్మన్ సామ్ కోషి హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యత (మిగతా 2లో)



### జిల్లాలో 30, 30 ఏ
# పోలీస్ యాక్ట్ అమలు

## - పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించవద్దు
## - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**
కామారెడ్డి జిల్లాలో 30 ఏ పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు ( ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఏ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించ రాదని తెలిపారు. ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా 4 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను గానికి, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాద్యమాలలో పోస్టులు పేటిన చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవని, హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# కడుపు నొప్పితో మృతి చెందిన బాలిక.

**సూర్య.బీర్కూర్.**
బీర్కూరు మండల కేంద్రానికి చెందిన శివశ్రీ 8 సంవత్సరాలు అను చిన్నారి శనివారం కడుపునొప్పితో మరణించింది. వివరాల్లోకి వెళితే శుక్రవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన విద్యార్థి కడుపునొప్పి రావడంతో ఉపాధ్యాయులు పాఠశాల నుండి బాలికను ఇంటికి పంపించారు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో బాలిక వాంతులు, విరోచనాలు చేసుకుంది. కూలీ పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి చేరిన తల్లిదండ్రులు చిన్నారి పరిస్థితి తెలియక ఆసుపత్రికి తీసుకెళ్లలేదు. శనివారం ఉదయం అపస్మారక స్థితిలోకి వెళ్లిన చిన్నారినీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడంతో అప్పటికే మృతి చెందిందని ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు. చిన్నారి మృతిపట్ల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.



### ఎల్ఓసి పత్రాలు అందజేసిన
# అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

## - తన నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యం



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
ఇందూరు అర్బన్ ఎమ్మెల్యేగా పేద రోగికి అండగా నిలిచి ధన్‌పాల్ సూర్య నారాయణ అర్హులైన వారికి ఎల్ఓసి పత్రాలను అందజేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన గౌతమ్ నగర్ నివాసి షేక్ బాబు మియా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాద్‌లోని నిమ్స్ , పంజాగుట్ట ఆసుపత్రిలో అత్యవసర (మిగతా 2లో)

# మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజావాణి రద్దు

## - ఇన్చార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
కామారెడ్డి జిల్లా శనివారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ఇంచార్జీ కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నోడల్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

## - అదనపు కలెక్టర్ అంకిత్ - ఎన్నికల పరిశీలకులతో కలిసి అధికారులతో సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అంకిత్ సూచించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్. సత్యనారా యణరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్ కుమార్ లతో కలిసి శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని, పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనందున ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా, సాఫీగా ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ నెల 11న పోలింగ్, 13న కౌంటింగ్ జరగనున్న దృష్ట్యా ఎన్నికల సిబ్బంది, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్, శిక్షణ




కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం గురించి చర్చించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలతో గట్టి నిఘా ఉంచాల న్నారు. సరిహద్దు ప్రాంతాలలో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు జరిపించాల న్నారు. పోలింగ్ కేంద్రాలలో తగిన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పరిశీలన చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలకు సంబంధించిన వివిధ రిపోర్టులను తప్పులు లేకుండా ఎప్పటికప్పుడు టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతూ, వెబ్ క్యాస్టింగ్ జరిపించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల వద్ద తగిన భద్రత, సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చివరి సమయంలో హడావుడి పడకుండా ముందస్తుగానే ఏర్పాట్లను చక్కబెట్టుకోవాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని తు.చ తప్పక పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు.ఎక్కడా అలసత్వానికి తావివ్వవద్దని, ఎన్నికల విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందన్నారు. నోడల్ అధికారులు మరోసారి ఎన్నికల నియమ, నిబంధనలను క్షుణ్ణంగా సరిచూసుకొని పొరపాట్లు దొర్లకుండా విధులు నిర్వహించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాల సంఖ్య తగ్గించేందుకే అవగాహన సదస్సు

## - ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవాలు జిల్లా రవాణాశాఖ అధికారి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు--2026 ముగింపు సమావేశం సందర్భంగా, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సూచనల మేరకు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు శనివారంతో దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ నాయకత్వంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీ గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు భాగస్వాములై విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల నుంచి హెవీ వెహికల్ డ్రైవర్ల వరకు, ఆర్టీసీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు సహా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి జె.



శ్రీనివాస్ మాట్లాడుతూ, 2030 నాటికి రోడ్డు ప్రమాదాలను 50 శాతం మేర తగ్గించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యానికి అనుగుణంగా రవాణా శాఖ పలు చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. సమాజంలో ఒక రోజులోనే మార్పు రావడం సాధ్యం కాదని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరియు ప్రజల సహకారంతో రాబోయే కాలంలో తప్పకుండా మంచి మార్పు కనిపిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాలో ముఖ్యంగా ద్విచక్ర వాహన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం వంటి అంశాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. ఈ ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ద్విచక్ర వాహనదారులకు సంవత్సరం పొడవునా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ముగింపు సమావేశంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు, మోమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ ఇజాజ్ ఖాన్, రవాణా శాఖ అధికారులు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాందీపనిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో నేడు దేశ్ పాండే ఫౌండేషన్ కాకతీయ సాండ్ బాక్స్ వారి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అమెరికాకు చెందిన ఎన్నారై చీ.జ. మూర్తి స్కిల్ ప్లస్ కోర్సు ముగించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.కళాశాల సీ.ఈ.వో. R. హరిస్మరణ్రెడ్డి మాట్లాడుతూ... జీవితంలో విజయం సాధించడానికి విద్యతోపాటు నేర్చుకున్న నైపుణ్యాలు తోడ్పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో అతిథి అమెరికన్ డాక్టర్ జీవన మూర్తి, కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబు, దేశ్పాండే ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ శేఖర్, సీనియర్ మేనేజర్ సాహితి, ట్రైనర్ శ్రీకాంత్, డాక్టర్ గణేష్, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



మండలంలోని సాఠాపూర్ గ్రామంలో మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టినట్లు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు, సర్పంచ్ లచ్చువార్ సుహాసిని నితిన్ తెలిపారు. శనివారం గ్రామంలో మంజూరైనటువంటి ఇండ్ల నిర్మాణం కోసం పలువురు లబ్ధిదారులు భూమి పూజ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, పేదలకు గృహాలను అందించేందుకు ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తూ, అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ఎంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఇప్పటివరకు 89 ఇండ్లను మంజూరు చేయగా 54 మంది లబ్ధిదారులు ఇండ్లను కట్టుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, ఎమ్మెల్యే కు ప్రత్యేకంగా ధన్యవాదాలను సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్ ఆలీ, వార్డు సభ్యులు నితిన్, రాజు, గంగాధర్, సాయమ్మ, గ్రామ అధ్యక్షులు కంఠం గంగారాం, మాజీ డైరెక్టర్ సాయిలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు ఉన్నారు.

# శ్రీ వైద్యనాథ శనీశ్వరునికి ప్రత్యేక పూజలు.!

## - శని త్రయోదశ పురస్కరించుకొని శనీశ్వరునికి ప్రత్యేక పూజలు

## -భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీ దగ్గర్లో వెలిసినటువంటి శ్రీ వైద్యనాథ శనీశ్వర దేవాలయంలో శని త్రయోదశి ని పురస్కరించుకొని శనివారం రోజున శనీశ్వరుని కి ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులు 19రూపాయి కాయిన్లను పట్టుకొని శనీశ్వరుని చుట్టూ 19 ప్రదక్షిణలు చేయడం జరిగింది, నువ్వుల తైలంతో భక్తులు శనీశ్వరునికి అభిషేకం చేశారు , అదేవిధంగా శివాలయంలో లింగం చుట్టూ ప్రదక్షిణలు చేసి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, సంవత్సరంలో ప్రత్యేక దినంగా భావించే శని త్రయోదశి కావడంతో పట్టణంలోని ప్రజలు భారీ సంఖ్యలో హాజరై హోమము నిర్వహించి తీర్థప్రసాద్ తీసుకొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గంగవరం ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఫణి శర్మ అరవింద్ శర్మ పూజారుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు, అన్న ప్రసాదము ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో లింగ గౌడ్ రవీందర్ రెడ్డి శ్రీనివాస్ సంతోష్ రాజు ఆసిరెడ్డి మారుతి పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్య సాధించాలి

## -సునీల్ రాథోడ్

**సూర్య నసురుల్లాబాద్**



నసురుల్లాబాద్ మండలం లోని సంగం, అంకోల్ తండా, హాజీపూర్, అంకోల్ గ్రామాల్లో ని ప్రభుత్వ ఉన్నత పాఠశా లల్లో చదువుతున్న నాలుగో, ఐదో తరగతి విద్యార్థులకు జిల్లా ఎస్సీ--ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యుడు సునీల్ రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్య వైపు ముందడుగు వేయాలన్న గొప్ప ఉద్దేశంతో ఈ కార్య క్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.తన వంతుగా ప్రతి పాఠశాలకు నాలుగు స్టడీ మెటీరియల్‌లను అందిస్తున్నట్లు చెప్పారు.విద్యార్థులు గురుకుల పాఠశా లల్లో సీట్లు సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలల కు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. నేటి రోజుల్లో ఎవరూ దోచుకోలేని ఆస్తి విద్య ఒక్కటే నని, చదువుతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. అందుకే ప్రతి విద్యార్థి కష్టపడి చదివి సీటు సంపాదించాలని సూచించారు. కార్యక్రమంలో సంగం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందదొండొబా, ఉపాధ్యాయులు పరవయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కోర్సులపై అవగాహన

**సూర్య నసురుల్లాబాద్**

స్థానిక ఎస్ఆర్ఎన్కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), బాన్సువాడ కళాశాల ప్రిన్సి పాల్ డా. ఇందూరు గంగాధర్ మరియు అధ్యాపకులు శుక్ర వారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లను (గర్ల్స్ మరియు కో-ఎడ్) సందర్శించి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ స్థాయిలో చదవగల వివిధ కోర్సుల గురించి వివరించారు. అలాగే ఎస్ఆర్ఎన్కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, గ్రంథాలయం మరియు ఇతర విద్యా సౌకర్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.జూన్ నెలలో విడుదలయ్యే దోస్త్ నోటిఫికేషన్ ద్వారా డిగ్రీ అడ్మి షన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానాన్ని సవివరంగా వివరించారు.విజయం సాధించిన ప్రముఖుల జీవితాలను ఉదాహరణగా పేర్కొంటూ, విద్యార్థులు కష్టపడి చదివి ఇంటర్మీ డియట్ ఉత్తీర్ణులై, ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అడ్మిషన్ ప్రచార కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు వినయ్ కుమార్, చిరంజీవి, భగవాన్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక తనిఖీ సక్రమమేనా

**సూర్య వేల్పూర్**

ఈరోజు వేల్పూర్ రైతు వేదికలో ఉపాధి హామీ 17వ విడత సామాజిక తనిఖీ ఉన్నతాధికారులు నిర్వహించారు. ఇట్టి సామాజిక తనిఖీ సక్రమంగా జరిగిందా అనేది అనుమానాలు రేకెత్తిస్తుంది. క్షేత్రస్థాయిలో జరిగిన పనులను ఎవరు పరిశీలించారు ఎంతవరకు పనులు పూర్తయినవి సక్రమంగా డబ్బుల పంపిణీ జరిగిందా అనేది మీమాంసగా మారింది. క్షేత్రస్థాయి పరిశీలన చేసిన థర్డ్ పార్టీ నివేదికలు ఇచ్చిన ఆధారంగా ఈ సామాజిక తనిఖీ చేయడం మాత్రం తప్పుల తడికే అని పలువురు అభిప్రాయపడుతు న్నారు. సామాజిక తనిఖీకి వచ్చినవారు తూతూ మంత్రంగా పూర్తి చేశారు అనేది ప్రజల ఆరోపణ. ఈ ప్రజా వేదికలో ఉన్నతాధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లను టెక్నికల్ అసిస్టెంట్లను పూర్తిస్థాయిలో వివరాలను కోరార అనేది ఒక ప్రశ్నగా మిగిలిపోయింది. ఈ ప్రజా వేదికలు ప్రతి పని సక్రమంగా నిర్వర్తించినట్లుగా ఉన్నతాధికారులు ముద్రవేశారు. కానీ ఇప్పటికీ గ్రామాల్లోని ఉపాధి పనులు చేసిన కూలీలకు డబ్బులు అందలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరి వీరికి సమాధానం ఎవరు చెప్తారు అనేది సంశయంగా మారింది. ప్రజా వేదికలో ప్రశ్నలను లేవనెత్తకుండా గుప్తంగా పూర్తి చేశారనేది ఒక ప్రశ్నగా తలెత్తింది. గ్రామాల్లోని మొక్కలను నాటిన




నివేదిక తప్పులతడకగా ఉన్నట్లు సమాచారం. ఎక్కడ కూడా మొక్కలను పెంచి వాటికి నీరు అందించిన దాఖలాలు కనబడలేదని ప్రజల అభిప్రాయం. సామాజిక తనిఖీకి వచ్చిన సీఆర్పీలు మండల స్థాయి అధికారుల కను సన్నల్లో పనిచేసి నివేదిక సమర్పించినట్లుగా చర్చలు జరుగుతున్నాయి. సామాజిక తనికి వచ్చినవారు ఏ ఒక్కరిని కూడా కూలీలను కూడా ప్రశ్నించకుండా తూతూ మంత్రంగా పూర్తి చేసినట్లుగా సమాచారం. విరు ఇచ్చిన సమాచారాన్ని బట్టి ఉన్నతాధికారులు నివేదికలకు సక్రమంగా ఉన్నాయని మండల ఉపాధి హామీ సిబ్బందికి బెష్ అంటూ కితాబ్ ఇచ్చినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సామాజిక తనిఖీ అనంతరం వచ్చిన ఉన్నతాధికారులు తనిఖీ చేసిన వివరాలను జరిగిన వాస్తవాలను ప్రజలకు ఇటు పత్రిక ముఖంగా తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కానీ మండల స్థాయి అధికారులే సామాజికతానికి బాగుందనేది కితాబును ఇచ్చుకోవడం అనేది ప్రజల్లో ప్రశ్నలు లేవనెత్తిన అంశంగా మారింది. ఏది ఏమైనా సామాజిక తనిఖీలు మండల ఉపాధి హామీ అధికారులు చెప్పినట్లుగా ప్రజా వేదికలో 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలో జరిగినటువంటి పనులను ఆడిటీ నిర్వహించడం జరిగిందని,కూలీలకు డబ్బులు సక్రమంగా చెల్లించడం జరిగినదని తెలిపారు. మరియు రిజిస్టర్లు గ్రామపంచాయతీలో సరైన విధంగా నిర్వర్తించాలని ఉన్నతాధికారులు తెలియజేశారని చెప్పారు.గత సంవత్సరంలో నాటిన మొక్కలు ఎక్కడైతే చనిపోయాయో వాటి స్థానాల్లో కొత్త మొక్కలు నాటించాలని ఆదేశించారనీ తెలిపినట్లుగా చెప్పడం జరిగింది. బ్యాంకుల్లో ఉండే అకౌంట్ సమస్యల వల్లఎవరికైతే డబ్బులు చెల్లించబడలేదో వారికి డబ్బులు చెల్లించాలని ఆదేశించారనీ తెలిపారు.ఈ సామాజిక తనిఖీలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయి గౌడ్ గారు ,డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ ఆఫీసర్ నారాయణ, సోషల్ ఆడి ప్రోగ్రాం మేనేజర్ అశోక్ , అంబుడ్స్ మెన్ శ్రీనివాస్ , ఎంపీడీవో బాలకిషన్ , ఏపీఓ అశోక్ , ఎస్ఆర్పి బాలు, టెక్నికల్ అసిస్టెంట్లు స్వరూప, శ్రీనివాస్, సుకేష్, కంప్యూటర్ ఆపరేటర్ రాము గౌడ్, మరియు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల సిలిండర్లను అందజేసిన ఉపసర్పంచ్

**సూర్య రెంజల్**



మహిళల కష్టాలను తీర్చేందుకై కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి యోజన పథకం కింద ఉచితంగా సిలిండర్లను అందించడం జరిగిందని ఉపసర్పంచ్ చీలం మానస రాకేష్ రెడ్డి తెలిపారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలో గ్రామానికి చెందిన సుమారు 8 మంది లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఉజ్వల సిలిండర్ను అందజేసినట్లు ఆమె తెలిపారు. మహిళలు కట్టెల పొయ్యి పైన వంటలు చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి వంట చేసుకునేందుకు వీలుగా ఉండేందుకై ఉజ్వల ద్వారా ఉచితంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ కుటుంబాలలో వెలుగును నింపినందుకై నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణ వేణీ,రమ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, బిజెపి నాయకులు దేశ్ పెట్ పోశెట్టి, ఓడ్డెన్న, పోచయ్య, రాకేష్ రెడ్డి, రవి, సాయిబాబా, అశోక్, పోశెట్టి, అరుణ్, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ 50వ వార్షికోత్స వాలు శనివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణ గౌడ సంఘ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాలలో భాగంగా కాటమ య్య ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లారు. అనంతరం తొలి రోజు వివిధ కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘ సభ్యులు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని భగిర్తిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నాగలక్ష్మి భర్త స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తక్షణ సహాయం కింద 15వేల రూపాయలను మండల పార్టీ నాయకుల ద్వారా శనివారం పంపించారు. మాజీ ఎమ్మెల్యే పంపిన నగదు ను మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ నాగలక్ష్మికి అందజేశారు. పార్టీ పరంగా స్వామి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీ పీ గుడిసె యాదగిరి, గ్రామ మాజీ సర్పంచ్ జంగం శ్రీశైలం, పార్టీ నాయకులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్రన్యాయవ్యవస్థ ఆధ్వర్యంలో బాలల రక్షణ కార్యక్రమం

**- బాల్య వివాహాలు వద్దు**

**సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కళాభారతి లో జరిగిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథా రిటీ మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాధన ఆర్గనైజ షన్ వారు కూడా పాల్గొన్నారు. బాల్య వివాహాలు చేయకూడదు బాల్య వివాహాల వల్ల ఎన్నో ఇబ్బందులు ఉంటాయని బాలల హింస లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించే చట్టాలు గురించి అవగాహన సదస్సులు ఏర్పడ చేస్తున్నామని సాధన ఆర్గనైజర్ సంస్థ కోఆర్డినేటర్ గిరిజ తెలియజేయడం జరిగింది. ఎక్కడ అయినా బాల్య వివాహం జరిగిన 1098 కి సమాచారం ఇవ్వాలి అని చెప్పటం జరిగింది.

## ఇంటింటి ప్రచారం జోరు పెంచిన అభ్యర్థులు

**- కాంగ్రెస్ అభ్యర్థులు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు ఒక్కొక్క అభ్యర్థి తనదైన శైలిలో ఇంటింటి ప్రచారం మరియు కమ్యూనిటీలు అదేవిధంగా సిండికేట్ లు తదితర అంశాలను బేస్ తీసుకొని వారికి తోచిన విధంగా ప్రచారంలో ముందు వరుసలో నిలుస్తున్నారు.. గంప ప్రసాద్ కళ్లెం సత్యం కంపరి శ్రీనివాస్ రామ్మోహన్, ఉరదండ వనిత రవి తదితర అభ్యర్థులు పలు వార్డుల్లో ప్రచారంలో దూసుకుపోతున్నారు.

## ఓటమి భయంతోనే మాజీ సీఎంకు సిట్ నోటీసులు


**సూర్య- బిక్కనూర్**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓడిపోతారని ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆధారాలను చూసి తట్టుకోలేక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయించిందని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లూరి హనుమంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఆందోళన నిర్వహిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం విచారణల పేరుతో ప్రజల దృష్టిని మళ్లించా లని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బస్వాపూర్ లో గద్దర్ జయంతి వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా శనివారం మండలంలోని బస్వాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గద్దర్ జయంతి వేడుకలను కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలబంద జిల్లా అధ్యక్షుడు దేవరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో గద్దర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ చేసిన కృషిని గుర్తించి ప్రతి సంవత్సరం కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రధానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కళాకారులు దయాకర్, స్వామి,వినయ్,జీవన్, అనిల్, తుడుం స్వామి, మల్లేష్ మల్లారెడ్డి,మేకల రవికుమార్, రోహిత్, తుడుం భూషణం, రాములు,పండరి, స్వామిలు పాల్గొన్నారు

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

**సూర్య- బిక్కనూర్**




విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని,ఆరోగ్య భారతి స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు చెప్పారు. శనివారం మండలంలోని తిప్పా పూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు, ఇతర విద్య సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి,ఆరోగ్య భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,మండల ఆరోగ్య భారతి అధ్యక్షులు రాజు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు టీవీ రత్నాకర్ రావు,డాక్టర్ నగేష్,చేపూరి శ్రీధర్ రావు,విజయ సింగ్ పాటిల్,గ్రామ ఉపసర్పంచ్ జీవన్,అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు శ్యామ్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## ప్రజానౌక గద్దర్ జయంతి వేడుకలు

**సూర్య వేల్పూర్**



అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శనివారం రోజున ప్రజానౌక గద్దర్ 78 వ జయంతి వేడుకలను నిర్వహించారు. సందర్భంగా ఆ మహా పోరాట యోధుడికి ఘన నివాళులు అర్పించి పీడిత ప్రజల కోసం పోరాడిన గద్దర్ యొక్క సేవలను కొనియాడారు. రచయిత గాయకుడు సామాజిక ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గద్దర్ పోరాటం త్యాగం మరువరానిది అన్నారు. జయంతి కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి ప్రభాకర్, అధ్యక్షులు గంగాదాసు, సలహాదారులు క్రాంతి, ఏవైఎస్ మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నూర్ బాషా జిల్లా ప్రధాన నూతన కార్యదర్శిగా మహమ్మద్ అహ్మద్ భాయ్

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి మండలంలోని తెలంగాణ ముస్లిం నూర్‌బాషా / దూదేకుల (వృత్తి) సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కమ్మర్ పల్లి మండలం,ఉప్లూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అహ్మద్ నియమితులైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ జైనోద్దీన్, జిల్లా అధ్యక్షుడు షేక్ సాదుల్ల తెలిపారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర కార్యవర్గం అధికారిక ఉత్తర్వులను శనివారం ప్రెస్ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ అహ్మద్ గత కొంత కాలంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించిన సంఘం రాష్ట్ర నాయకత్వం,జిల్లా స్థాయిలో సంస్థను బలోపేతం చేసే బాధ్యతను ఆయనకు



అప్పగించిందన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నూర్‌బాషా/దూదేకుల కమ్యూనిటీ సభ్యులను ఏకం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడం మరియు అవగాహన సదస్సులు నిర్వహించడం, రాష్ట్ర కార్యవర్గ సూచనల మేరకు జిల్లాలో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతమన్నారు. ఈ నియామక పత్రం పై సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సిద్దా సాహెబ్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు షేక్ షాదుల్లా రిజిస్టర్ నామాపత్రాల పై సంతకాలు చేశారు. అహ్మద్ నియామకం పట్ల పలువురు కమ్యూనిటీ నేతలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో జిల్లాలో సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అహ్మద్ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ సాజీత్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ షాహిద్, కోశాధికారి మహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం

## -సహ చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ యం.ఏ.సలీం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ యొక్క మూడవ రోజు ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో లింగాయపల్లి లో జరుగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరం లో వాలంటీర్లు గ్రామ పంచాయతీ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి , రోడ్లు ఊడ్చి పరిశుభ్రత గూర్చి తెలియచేసారు. ఈ సందర్భంగా రెండవ సెషన్ కు ముఖ్య అతిథిగా హాజరైన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ శ్రీ యం.ఏ.సలీం గారు మాట్లాడు తూ, అన్ని ప్రభుత్వ ఆఫీసుల నుండి సమాచారాన్ని కోరే హక్కు ప్రతి పౌరుడు కలిగి ఉన్నారని, ఈ చట్టం బ్రహ్మాస్త్రం అని, తద్వారా జవాబు దారీతనం, బాధ్యతాయుత పాలన అందుతుందని , చట్టం గూర్చి వివరంగా వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మొక్క నాటి వాలంటీర్లకు అభినందన సర్టిఫికెట్ లు అందచేశారు. అలాగే సలహాదారులు భోనగిరి సద్గుణ రాజేశ్వర్ గారు మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం లేకపోతే పౌరుల హక్కులు ప్రమాదం లో పడిపోయేవని ,కావున చట్టాన్ని సక్రమ పద్దతిలో వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యం.డి.తాహెర్ హుస్సేన్, డాక్టర్ వి.అశోక్, భాగ్యలక్ష్మి, జాముు,విజయ లక్ష్మి,పవిత్ర, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అడవులను కాపాడే బాధ్యత అందరిదీ

## - డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీధర్ రావు

**సూర్య కామారెడ్డి టౌన్.**



కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ యొక్క నాల్గవ రోజు ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో లింగాయపల్లి లో జరుగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరం లో వాలంటీర్లు కొండాపూర్ ప్రాంత అడవిని సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీధర్ రావు మాట్లాడుతూ, సామాజిక అడవుల పెంపకం గూర్చి,రిజర్వ్ ఫారెస్ట్ గూర్చి,అగ్ని ప్రమాదాలు సంభవిం చినప్పుడు రక్షించుకునే విధానాల గూర్చి వివరంగా తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీట్ అధికారి స్రవంతి వాలంటీర్లు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని పరామర్శించిన మల్లికార్జున్ రెడ్డి

**సూర్య వేల్పూర్**



వేల్పూరు మండలం పడగల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అర్గుల్ రాజారాం అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని ఈ రోజు బాల్కొండ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి డాక్టర్ మల్లికార్జున రెడ్డి పరామర్శించరూ .ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్లన్న గారి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల నర్సరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి భాను చందర్,బద్దం సురేష్, కొట్టాల గంగారెడ్డి,దొడ్డికింది రాజేందర్,సామ గంగా రెడ్డి, గజేందర్,నరేష్, కుల్పటి రవి,బాలు, ముకుంద్ రాజేశ్వర్, గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలకు 45 వేల బహుమతుల విరాళం

**సూర్య నాగిరెడ్డిపేట్**

సీఎం కప్ మండల స్థాయి క్రీడల్లో పాల్గొని విజేతలైన క్రీడాకారులకు శనివారం మండలంలోని చినుర్ గ్రామానికి చెందిన బిజెపి మహిళా నాయకురాలు కొండ మీరాతాయి తన స్వంత ఖర్చులతో 45 వేల రూపాయల విలువైన బహుమతులను విరాళం గా అందించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందిం చుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు. అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయి ఛాంపియన్లుగా ఎదుగొచ్చన్నారు. సీఎం కప్ క్రీడల ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు.

# దళితులను అంటరాని వారిగా చూడద్దు

## -రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్

**సూర్య,లింగంపేట్**



దళితులను అంటరాని వారిగా చూడకుండా రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు తెలుసుకొని ఉండాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ అన్నారు. శనివారం లింగంపేట్ మండలంలోని భయంపల్లి గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలన్నారు. దళితులను అంటరాని వారిగా చూడవద్దు దూషించవద్దన్నారు. అలాంటివి జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించే హక్కు రాజంగ్యం కల్పించిందని పౌర హక్కుల పై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,జిపిఓ విజయ్,గ్రామస్తులు, మహిళలు,పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై దాడి

## - కేసు నమోదు చేసిన ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నప్పటికీ అక్రమంగా మద్యం నిల్వ ఉంచి అధిక ధరలకు మద్యం అమ్ముతున్న బెల్ట్ షాపులపై నమ్మకమైన సమాచారంతో శనివారం రైడ్ చేసి 2 షాపులపై దాడి నిర్వహించి 4455/- విలువగల మద్యాన్ని సీజ్ చేసి బెల్ట్ షాపు యాజమనులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ. ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయిఅని తెలిపారు.

# మానవ హక్కుల పై అవగాహన

**సూర్య రెంజల్**



దేశంలో పౌరుల జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం మరియు గౌరవానికి సంబంధించిన హక్కులను రక్షించడం మరియు ప్రోత్సహించడం పై అవగాహన కల్పించినట్లు మండల మానవ హక్కుల సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరిస్తామన్నారు. విద్యార్థులతో మానవ హక్కుల విలువలపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యాలయంలో పరిధిలోని గ్రామంలో చేపట్టవలసినటువంటి సమస్యల పరిష్కారం కోసం ఎన్ హెచ్ ఆర్ సి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మానవ హక్కుల మరియు పర్యవేక్షణ, సిఫారసులు, న్యాయపరమైనటువంటి వాటిపై పోరాటం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఈశ్వర్, మానవ హక్కుల సంఘం నాయకులు హనుమంతరావు ఉన్నారు.

# నియామక పత్రం అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన రేగుళ్ల భూలక్ష్మిని బీసీ సంక్షేమ సంఘం ఆర్మూర్ డివిజన్ మహిళా లేబర్ అధ్యక్షురాలిగా రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ నియమించారు. ఈ మేరకు ఆమెకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకం ఉంచి పదవిని ఇచ్చిన రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ ఇచ్చిన పదవిని కార్యదీక్షతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బత్తిని రమణ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి నారా గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంత ఏర్పాటు చేయాలని కోరుతున్న గ్రామస్తులు

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో పశువుల సంత ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. బీర్కూరు మండలంలో ఎక్కువ మంది రైతులు పశుపోషణ పై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం పశువులను కొనుగోలు చేయడం, అమ్మకం చేయడం వలన దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అందువలన గ్రామంలో వారానికి ఒక రోజు పశువుల సంత ఏర్పాటు చేసుకోవడం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, పశుసంవర్ధక కార్యక్రమాలు అభివృద్ధి చెందుతాయని వారు తెలిపారు.

**గ్రామ పంచాయతీ ఆర్థిక వ్యవస్థ బలోపేతం**

మండల కేంద్రంలో సంత ఏర్పాటు చేయడం వలన గ్రామపంచాయతీకి ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని గ్రామం అభివృద్ధి చెందడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో సంత ఏర్పాటు చేస్తే కొనుగోలుదారులకు, అమ్మకం దారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, బీర్కూరు మండల కేంద్రం మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి దగ్గరలో ఉన్నందున పశువులు, మేకల సంత చుట్టుపక్క గ్రామాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. అధికారులు దీనిపై స్పందించి రాబోవు రోజులలో పశువుల సంత ఏర్పాటు చేయవలసిందిగా గ్రామపంచాయతీ పాలకవర్గానికి గ్రామస్థులు కోరుతున్నారు.

# డిగ్రీ కోర్సులపై అవగాహన

**సూర్య నసురుల్లాబాద్**

స్థానిక ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), బాన్సువాడ కళాశాల ప్రిన్సి పాల్ డా. ఇందూరు గంగాధర్ మరియు అధ్యాపకులు శుక్ర వారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లను (గర్ల్స్ మరియు కో-ఎడ్) సందర్శించి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ స్థాయిలో చదవగల వివిధ కోర్సుల గురించి వివరించారు.

# గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

**- తహశీల్దార్ కార్యాలయం ఎదుట అక్కంపల్లి గ్రామస్తుల నిరసన - అధికారులకు వినతి పత్రాలు అందజేత**



**సూర్య నాగిరెడ్డిపేట్**

మండలంలోని తాండూరు గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటైన అక్కంపల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అధికా రులు స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం అక్కంపల్లి గ్రామస్తులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ వెంకాగౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు తహసిల్దార్ కార్యాలయానికి తరలి వచ్చి కార్యాలయం ఆవరణలో ఆర్డీఓ రావాలం టూ, గ్రామపం చాయతీకి స్థలాన్ని కేటాయిం చాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో అక్కంపల్లి కిచ్చన్నపేట గ్రామాలు ఉండగా ప్రభుత్వం అక్కంపల్లి గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసింది. నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో భవన నిర్మా ణానికి స్థలాన్ని కేటాయించాలన్నారు. అక్కంపల్లి గ్రామ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 91/1 లో ఉన్న ప్రభుత్వ భూమిని కిచన్నపేట గ్రామస్తులు వినియోగించుకుంటున్నారని, అన్ని అధికారులు స్వాధీనం చేసుకొని అక్కంపల్లి గ్రామ పంచాయతీ భవనం తో పాటు గ్రామం మహిళా సంఘం భవన నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించాలని అధికారులను కోరారు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, పోలీస్ సిబ్బందితో వచ్చి నిరసన కార్యక్రమాన్ని విరమించాలని నచ్చ జెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం గ్రామస్తులు ఇంచార్జ్ తహసిల్దార్ రాజేశ్వర్, ఇన్చార్జ్ ఎంపీడీ వో ప్రవీణ్ కుమార్ లకు వినతి పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ తహసిల్దార్ రాజేశ్వర్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఈ సమ స్యను జిల్లా ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేం దుకు కృషి చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. దీంతో వారు తమ ఆందోళనను విరమించుకు న్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ వెంకట్ గౌడ్, నాయకు లు బండ బాబు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

# ముగిసిన సీఎం కప్ క్రీడలు



**సూర్య నాగిరెడ్డిపేట్**

సీఎం కప్ మండల స్థాయి క్రీడలు నాగిరెడ్డిపేట లో శనివారంతో ముగిసాయి. సీఎం కప్ మండ ల స్థాయి క్రీడలను మండల కేంద్రంలోని తెలం గాణ ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజులపాటు నిర్వహించారు. ఈ సీఎం కప్ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, నెట్ బాల్, ఖోఖో, అట్లాటిక్స్ లో అండర్ 14 నుండి అండర్ 20 వరకు రన్నింగ్ పోటీలను నిర్వహించారు. కబడ్డీ బాలుర విభాగం లో విన్నర్ గా బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందగా, రన్నర్ గా ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. కబడ్డీ బాలికల విభాగంలో విన్నర్ గా ఆత్మకూర్, రన్నర్ గా మాల్ తుమ్మెద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు నిలిచారు. వాలీ బాల్ క్రీడల్లో విన్నర్ గా నాగిరెడ్డిపేట్, రన్నర్ గా మాల్ తుమ్మెద పాఠశాలల విద్యార్థులు నిలిచారు. నెట్ బాల్ క్రీడల్లో బాలికల విభాగంలో విన్నర్ గా మాల్ తుమ్మెద, రన్నర్ గా తాండూర్ పాఠశాల విద్యా ర్థులు నిలిచారు. నెట్ బాల్ బాలుర విభాగంలో విన్నర్ గా తాండూర్, రన్నర్ గా మాల్ తుమ్మెద పాఠశాలల విద్యార్థులు నిలిచారు. ఖోఖో క్రీడల్లో బాలికల విభాగంలో విన్నర్ గా బొల్లారం, రన్నర్ గా ఆత్మకూర్ పాఠశాలల విద్యార్థులు నిలిచారు. బాలుర విభాగంలో విన్నర్ గా బొల్లారం, రన్నర్ గా ఆత్మకూరు పాఠశాల విద్యార్థులు గెలుపొం దారు. సీఎం కప్ లో గెలుపొందిన విద్యార్థులకు 45 వేల రూపాయల విలువైన ట్రోఫీ లు, షీల్డ్ లు ఇతర బహుమతులను మండలంలోని చినూరు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకురాలు కొండ మీరా తాయి డొనేట్ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ బహుమతులను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, స్థానిక ఎస్ఐ భార్గవ్ గౌడ్, ఇన్చార్జ ఎంఈఓ వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

# గ్రామీణ క్రీడా ప్రతిభను వెలికి తీయడానికే సీఎం కప్ క్రీడలు

**-లింగంపేట్ ఎంపీడీఓ నరేష్**



**సూర్య,లింగంపేట్**

గ్రామీణ క్రీడా ప్రతిభను వెలికితీ యడానికే సీఎం కప్ క్రీడలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిం దని ఎంపీడీఓ నరేష్ అన్నారు.అందులో భాగంగానే గత రెండు రోజులుగా లింగంపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ కబడ్డీ,ఖోఖో,వాలీబాల్, క్రీడలు నిర్వహించారు.శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ ప్రైజ్ డిస్ట్రిబ్యూ షన్ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. సీఎం కప్ క్రీడలను కైవసం చేసుకున్న క్రీడాకారుల బృందాన్ని అభినందించారు.ఓడినవారు కృంగి పోకుండా మళ్లీ గెలుపు కోసం ప్రయత్నించాలని క్రీడాకారులకు సూచించారు.సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన బాలుర కబడ్డీ విజేత శెట్పల్లి సంగారెడ్డి,ద్వితీయస్థానం బాణాపూర్,బాలుర ఖోఖో విజేత లింగంపేట్,బాలికల ఖోఖో విజేత శెట్పల్లి,ద్వితీయ స్థానంలో శెట్పల్లి సంగారెడ్డి, బాలుర వాలీబాల్ విజేత పోల్కంపేట్,ద్వితీయ స్థానంలో పోతాయిపల్లి,బాలికల కబడ్డీ విజేత శెట్పల్లి సంగారెడ్డి,ద్వితీయ స్థానంలో లింగంపేట్ నిలువడంతో అట్టి క్రీడాకారుల బృందాలకు సీఎం కప్ మెమెంటోలను ఎంపీడీవో నరేష్, గ్రామ సర్పంచ్ కౌడ రవీందర్,ఎంఈఓ షౌకత్ అలీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాహబ్ చేతుల మీదుగా అందజేశారు.సీఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహి ంచిన ఫిజికల్ డైరెక్టర్ రాజా గౌడ్, పీఈటీలు శ్రీలత,రాజేందర్ రెడ్డి,కవిత, సంతోష్ కుమార్, సంగమేశ్వర్, నవీన,రవీందర్ సింగ్,సంతోష్ కుమార్ జీవ దన్,పీఈటీలను ఎంపీడీవో నరేష్, అభినం దించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్,శెట్పల్లి సర్పంచ్ అట్టెం శ్రీనివాస్, బొల్లారం క్రాంతి కుమార్,గుండా బాల్ కిషన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపాధ్యా యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీ.. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య, నాగిరెడ్డిపేట్**

గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన శనివారం మండలంలోని బంజారా తాండ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం బంజారా తాండా గ్రామానికి చెందిన సాతెల్లి బాల్ రాజు (45) అనే వ్యక్తి ఈనెల 26న రాత్రి 8 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన ఎక్కల దేవి అరవింద్ కుమార్ అనే వ్యక్తితో కలిసి పోచారం ప్రధాన కాలువ బ్రిడ్జి వద్ద బోధన్ – హైదరాబాద్ ప్రధాన రహదారిని దాటుతుండగా రోడ్డుపై ఎల్లారెడ్డి వైపు నుండి మెదక్ వైపు వెళ్తున్న ఓ గుర్తు తెలియని కారు వీరిద్దరిని బలంగా ఢీ కొట్టీ కారును ఆపకుండా కారుతో సహా వ్యక్తి పారిపోయాడు. ఈ ప్రమాదంలో సాతెల్లి బాల్ రాజ్ తలకు తీవ్రగాయలు కాగా, ఎక్కల దేవి అరవింద్ కుమార్ కు కాలు విరిగింది. తీవ్ర గాయాలపాలైన సాతెల్లి బాల్ రాజ్ ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్సలు జరిపించారు.



కాగా బాల్ రాజ్ పరిస్థితి విషమించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# శెట్పల్లి విద్యార్థి రిపబ్లిక్ దినోత్సవ న్యూ ఢిల్లీ ఎన్సీసీ క్యాంపుకు ప్రాతినిధ్యం



**సూర్య,లింగంపేట్**

కామరెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామానికి చెందిన మోక్షశ్రీ మహారాజ్ మొన్న జరిగిన రిపబ్లిక్ క్యాంప్ దినోత్సవానికి న్యూ ఢిల్లీకి ఎంపిక కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.శెట్పల్లి గ్రామానికి చెందిన అశోక్ మహారాజ్,శ్రావణి మహారాజ్ ల కూతురు మోక్షశ్రీ మహారాజ్ హైదరాబాద్ ఎస్టీ జోసెఫ్ పబ్లిక్ స్కూల్లో 9 వ తరగతి చదువుతుందని ప్రతిష్టాత్మక గణతంత్ర దినోత్సవ 2026 న్యూఢిల్లీ క్యాంపు ఎంపికై జాతీయస్థాయిలో హైదరాబాద్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్,తెలంగాణకు డైరెక్టరేటకు ప్రాతినిధ్య వహించడం చాలా గొప్ప విషయం అన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న ఏన్సీసీ క్యాడేట్లతో గణతంత్ర దినోత్స వ పరేడ్లో న్యూ ఢిల్లీలోని కరియప్ప గ్రౌండ్లో జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు,ర్యాలీలో పాల్గొని ప్రధానమంత్రికి గౌరవ వందనం అందించా రు.న్యూఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో స్థానం సంపాదించ డం ఆమె కుటుంబానికి ఏన్సీసీ సమాజానికి గర్వకారణం అన్నారు.ఆమెను గ్రామస్తులు, పలువురు అభినందించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.పి శ్రీనివాస్ రావు సిఐ రాజారెడ్డి



**సూర్య ఎల్లారెడ్డి**

మున్సిపల్ ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాలను శని వారం డీఎస్పీ శ్రీని వాస్ రావు, సిఐ రాజారెడ్డి తో కలిసి పరిశీలించారు, కౌంటింగ్ జరిగే సెంటర్ ఐన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలించారు అనంతరం డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ 8 పోలింగ్ కేంద్రాలు 12 వార్డులు 24 బూతులు ఉన్నట్లు తెలిపారు కౌంటి ంగ్ జరిగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అలాగే పోలింగ్ బూత్ల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు పోలీస్ బలగాలను దింపుతామని తెలిపారు శాంతియుతంగా ఎన్నికలు జరగాలని ఆయన తెలిపారు వెంట సిఐ రాజారెడ్డి, ఎస్సై బోజ్జ మహేష్ ఉన్నారు

## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-కాంప్లెక్స్ ప్రధనోపాధ్యాయురాలు వసుధ**



**సూర్య,లింగంపేట్**

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని శెట్పల్లి కాంప్లెక్స్ ప్రధనోపాధ్యాయురాలు వసుధ ఉపాధ్యాయులకు సూచించారు. ఆమె శనివారం లింగంపేట్ మండ లంలోని శెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేషంలో మాట్లాడారు పదవ తరగ తిలో విద్యార్థులు 100 శాతం మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.దానికి తగ్గట్టు వారికి ఈవినింగ్ క్లాసులు నిర్వహించాలన్నారు. ఈవినింగ్ క్లాసుల కోసం విద్యార్థులకు ప్రభుత్వం స్నాక్స్ ఇస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు అభ్యాసన ప్రాథమిక ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలన్నారు.మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పేపర్ ప్లేట్స్ బదులు స్టీల్ ప్లేట్లు సమకూర్చారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ,స్వామి,ఎల్లం,శ్రీనివాస్,గంగమ్మ,ప్రదీప్,జయశ్రీ,నారాయణ,సి ఆర్పి పడమటి రాజు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే మాజీ సీఎంకు సిట్ నోటీసులు

**సూర్య- బిక్కనూర్**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓడిపోతారని ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆధారాలను చూసి తట్టుకోలేక రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయించిందని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లూరి హనుమంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసు లు జారీ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలంలోని పెద్దమల్లారె డ్డి గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఆందోళన నిర్వహిం చారు. కాం గ్రెస్ ప్రభుత్వం విచారణల పేరుతో ప్రజల దృష్టిని మళ్లించా లని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు